# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

సోమవారం 22 డిసెంబరు 2025 | www.prajaswaramdailly.com | 4 pm


## తెల్లారక ముందే తెల్లారిన బతుకులు

### మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

### ముగ్గురి మృతి



మంచిర్యాల, ప్రజాస్వరం : మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం ఎక్స్ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజాము రోడ్డు ప్రమాదం సంభవించింది. బొలెరో వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు మృతి చెందారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి 23 మంది కూలీలు వరి నాట్లు వేసేందుకు బొలెరో వాహనంలో కరీంనగర్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన లారీ వీరి వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు ఘటనా స్థలంలోనే మృతి చెందగా.. మరో ఇద్దరు చికిత్స పొందుతూ మరణించారు. 13 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రాయదుర్గంలో డ్రగ్స్ దందా



హైదరాబాద్ : రాయదుర్గం పరిధిలోని కో లివింగ్ హాస్టల్ లో డ్రగ్స్ దందా మరోసారి వెలుగు చూసింది. స్థానిక అంజయ్య నగర్ లోని కో లివ్ గెర్నట్ పీజీలో డ్రగ్స్ దందా సాగుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్ వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులు, డ్రగ్స్ ను వినియోగిస్తున్న ముగ్గురిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి 12 గ్రాముల ఎండీఎంఏ, 7 గ్రాముల ఓజీ కుష్ , 6 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సరఫరాదారులను ఏపీకి చెందిన డ్రగ్ పెడ్లర్లు వంశీ దిలీప్ , బాల ప్రకాశ్ గా, వినియోగదారులను హైదరాబాద్ కు చెందిన మణికంఠ, రోహిత్ , తరుణ్ గా గుర్తించారు. నిందితులను రాయదుర్గం పోలీసులకు అప్పగించారు.



# గ్రామాల సమగ్ర అభివృద్ధి

## ఆ దిశగా ముందుకు వెళ్లాలి

### ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

### సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుల సభ్యుల ప్రమాణం

### ప్రజా ప్రతినిధులను సన్మానించిన శాసనసభ్యుడు

నార్సింగి డిసెంబర్ 22 (ప్రజా స్వరం)

మండల కేంద్రంలోని నార్సింగి సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్ నివాసం లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు తో గెలిచిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని పురస్కరించుకొని, బాధ్యతలు స్వీకరించనున్న ప్రజా ప్రతినిధులను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువాలతో సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారదర్శక పాలన, సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా కృషి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాయని, అదే స్ఫూర్తితో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని నూతన ప్రజా ప్రతినిధులను కోరారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా ప్రభుత్వంతో కలిసి ప్రజల సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, మాజీ సర్పంచ్ యెర్రం అశోక్ గుప్తా, శ్రవణ్ కుమార్ (బాబీ), పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి రావు, యూత్ నాయకులు రాజశేఖర్, ఓం ప్రకాష్ యాదవ్, కందరి నవీన్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం..



నార్సింగి డిసెంబర్ 22 (ప్రజా స్వరం)

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజేశ్వర్, సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు గణిత శాస్త్ర ఆకృతలను ప్రదర్శించడం, క్విజ్ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోసుధాకర్ రెడ్డి, రాధ, చల్లా లక్ష్మణ్, భవాని, వెంకటేష్, మనోహర్ రావు, శారదా, ఉమా దేవి, ఉమా మహేశ్వరీ, హిమవర్ష, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ల ప్రమాణ స్వీకారం

### జిల్లా లో 492 గ్రామపంచాయతీలో నూతన సర్పంచ్లు...

మెదక్ డిసెంబర్ 22 (ప్రజా స్వరం)



మెదక్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ ల్లో కొత్త సర్పంచ్ల ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. మెదక్ జిల్లా పరిధిలో 492 గ్రామపంచాయతీ లకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ తరుణంలో కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే సోమవారం స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లకు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.

# 2025లో కేసులు 32,040

## 2024లో 28, 626..

### పెరిగిన నేరాలు

### రాచకొండ పరిధిలో వార్షిక నివేదిక విడుదల

హైదరాబాద్, ప్రజాస్వరం



రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు పెరిగాయి. 2024లో 28,626 కేసులు నమోదు కాగా.. 2025లో ఈ సంఖ్య 33,040కు పెరిగింది. మహిళలపైనా గత ఏడాదితో పోలిస్తే 4 శాతం అధికంగా నేరాలు నమోదయ్యాయి. డ్రగ్స్ రవాణా చేస్తున్న 495 మందిని అరెస్టు చేసి.. రూ.20 కోట్లు విలువ చేసే మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నాం. ఇందులో తెలంగాణకు చెందిన వారు 322 మంది, ఇతర రాష్ట్రాల వారు 172 మంది, ఒక విదేశీయుడు ఉన్నారు. కమిషనరేట్ పరిధిలో 227 ఎన్డీపీఎస్ అనుమానిత షీట్లను తెరిచాం. నాన్ బెయిలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండను తీర్చిదిద్దాం'' అని రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.

**గణాంకాలు..**

579 కిడ్నాప్ కేసులు
1224 పోక్సో కేసులు
దోపిడీ కేసులు 3
దొంగతనాలు 67
ఇళ్లలో చోరీలు 589
వాహనాల చోరీలు 876
సాధారణ చోరీలు 1,161
హత్యలు 73
లైంగిక దాడులు 330
వరకట్నం మరణాలు 12
గృహ హింస కేసులు 782

''కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది 21,056 కేసులను (78 శాతం) పరిష్కరించాం. 12 కేసుల్లో దోషులకు 20 ఏళ్ల జైలుశిక్ష పడేలా దర్యాప్తు చేశాం. అడ్డగూడూరు పీఎస్ పరిధిలో జరిగిన హత్య కేసులో 17 మంది నిందితులకు జీవిత ఖైదు పడింది. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై 3,734 కేసులు నమోదు చేశాం. 6,188 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశాం. సైబర్ క్రైమ్ బాధితులకు రూ.40.10 కోట్లను రిఫండ్ చేశాం.

## రాష్ట్ర ప్రయోజనాల కోసమే కేసీఆర్ మాట్లాడారు

### రాజకీయాల కోసం రాష్ట్రం పరువు తీయొద్దు

### హరీశ్‌రావు



హైదరాబాద్ , ప్రజాస్వరం రాష్ట్ర ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆయన పాలనలో రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి సాధించిందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్ మాట్లాడారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై ఆయన స్పందించారు.

''బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అద్భుత ఆర్థిక ప్రగతి సాధించింది. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలో రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా కేసీఆర్ నిలిపారు. మూడురెట్లు జీఎస్‌డీపీ, తలసరి ఆదాయం పెరిగింది. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక అరాచకత్వం జరిగిందని రేవంత్ ఆరోపించారు. రాజకీయాల కోసం రాష్ట్రం పరువు తీయొద్దని కోరుతున్నానని అన్నారు. సొంత పార్టీ నేతలనే తొక్కుకుంటూ పెరిగినట్లు ఆయన స్వయంగా చెప్పారు. రూ.50కోట్లు పెట్టి రేవంత్ పీసీసీ పదవిని కొనుగోలు చేసినట్లు గతంలో కోమటిరెడ్డి చెప్పారని గుర్తు చేశారు. నిజాయతీగా, త్యాగాల పునాదులపై ఎదిగిన నాయకత్వం మాది. ఎమ్మెల్యే, మంత్రి పదవులను గడ్డిపోచల్లా త్యాగాలు చేసిన చరిత్ర మా పార్టీ నేతలది'' అని హరీశ్‌రావు అన్నారు.